H. S. C. తెలుగు సుబోధిని
వె. 2-12 న. పై.
ఉభయ భాషా ప్రవీణ
(శ్రీ) మేడిగడ్డ అంజనేయమూర్తి.
ఇందు ప్రతి [illegible] ప్రశ్నలకు సమాధానములు, [illegible] ఉపవాచకముల ప్రశ్నలకు సమాధానములు, అబ్జెక్టివ్ టైపు ప్రశ్నలు- సమాధానములు కలవు. పరీక్షలకు వెళ్ళు విద్యార్థులకిది అమూల్యమైన గ్రంథము.
పుస్తకములు:- జయభారత్ బుక్ డిపో,
సుల్తాన్‌బజార్, హైదరాబాద్ ఆం. ప్ర.

సంపుటం 11 సంచిక 327 స్థాపితం 1925 రిజిష్టరు నంబరు 45

గోలకొండపత్రిక

10-12-1958 హైదరాబాద్ బుధవారం
సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం.ఏ.
4 పేజీలు 7 నయా పైసలు

Golden Chance Sure Success
H.S.C. హిందీ ఫైనల్ 1959
(రూ 2-00)
(సాహిత్యరత్న, కోవిద్ కాకమణి [illegible])
ప్రచురణకర్తలు:-
దాచేపల్లి కిష్టయ్య అండ్ సన్సు,
సికింద్రాబాద్, హైదరాబాద్, వరంగల్.

ప్రభుత్వ శాఖలలో 'రెడ్‌టేపిజం' నిర్మూలన అవశ్యకత

జంటనగరాలకు నీటిసరఫరాబాధ్యత

మున్సిపల్ కార్పొరేషన్‌లకు ఒప్పగించడం సముచితమని ముఖ్యమంత్రి

హైదరాబాద్, డిసెం 9

ప్రజలకు మంచి నీటిసరఫరా బాధ్యత ప్రధానంగా కార్పొరేషన్‌ది. కావున నగర నీటిసరఫరా వ్యవస్థను హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌కు అప్పగించడం తగునని ముఖ్యమంత్రి సంజీవరెడ్డిగారు అభిప్రాయపడినారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి నేటిసాయంత్రం మీర్ ఆలమ్ చెరువువద్ద 180లక్షల గ్యాలన్‌లనీటినిపరిశుభ్రంచేసే "ఫిల్టర్"కు ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమానికి ఇరిగేషన్ విద్యుచ్ఛక్తిమంత్రి జె. వి. నరసింగరావుగారు అధ్యక్షత వహించారు.

బొంబాయి, కలకత్తా, మద్రాస్, ఢిల్లీలాంటి పెద్దనగరాలలో పౌరులకు మంచి నీటిసరఫరా బాధ్యతను అక్కడి కార్పొరేషన్‌లే నిర్వహిస్తున్నాయని కొనకు హైదరాబాదు, సికింద్రాబాదు నగరాలకన్న చిన్నవైన విజయవాడ, గుంటూరులలో గూడా మున్సిపాలిటీలే మంచి నీటిసరఫరా చేస్తున్నాయని ముఖ్యమంత్రి వివరించారు.

మీర్ ఆలమ్ చెరువువద్ద ఈ ఫిల్టర్ నిర్మాణంతో హైదరాబాదు సికింద్రాబాదు నగరాల ప్రజలు వాడుకొనే మంచినీటిని శుభ్రంచేసే ఆసఫ్‌నగర్‌లోని ఫిల్టర్‌పైగల ఒత్తిడి తగ్గుతుంది ఆసఫ్‌నగర్ ఫిల్టర్ సరఫరా చేసేది ఉస్మాన్‌సాగర్ నీరు ఈ కొత్త ఫిల్టర్‌వల్ల రోజుకు మనిషి ఒక్కంటికి 25 గ్యాలన్ల నీరు సరఫరా చేయడం సాధ్యం కాగలదు. మూసీనదికి దక్షిణానగల నగర ప్రాంతాలకు ఇక చాలినంతగా నీరు లభించగలదు.

ముఖ్యమంత్రి తమ ప్రసంగంలో ఇంకా ఇలా సూచించారు:-

నీరు ప్రతిఒక్కరికి ప్రధానమైన అవసరం కావున ప్రభుత్వం ప్రతిఒక్కరికి చాలినంత నీరు సరఫరా చేయాలి- నగరాలు పట్టణాలందు నీటిసరఫరా సంతృప్తికరంగానే ఉన్నా పల్లెలవిషయమై పరిస్థితి మరొక విధంగా ఉన్నది- అక్కడ మంచినీటి సౌకర్యాలు చాలినంతగా లేవు. కొన్ని కొన్ని గ్రామాలందు ప్రజలు మంచి నీటికై మైళ్ళకొలది వెళ్ళాల్సి ఉంటుంది. అనంతపురం జిల్లాలోని కొన్ని గ్రామాలలో ఇట్టిపరిస్థితేకలదు. కనీసం గ్రామానికి ఒకటైనా మంచి నీటిబావి ప్రభుత్వం సమకూర్చాలి

మంత్రి జె. వి- నరసింగరావుగారు తమ ప్రసంగంలో ఆంధ్ర ప్రదేశ్ ఏర్పడిన తరువాత మంచినీటి సరఫరాసౌకర్యం పెంపొందింపబడుచున్నదన్నారు- "ఇంతకు క్రితం సంవత్సరానికి పదిపబ్లిక్ నల్లాలు ఏర్పరచబడుచుండేవి- గడచిన రెండు సంవత్సరాలనుండి ఏటా 50 చొప్పున పబ్లిక్ నల్లాలు వేయబడినవి. ఈమధ్య నగర జనాభా విపరీతంగా పెరిగినది. నగరంలో కొన్ని పరిసర ప్రాంతాలు చేర్పబడినవిగూడా".

తొలుత చీఫ్ ఇంజనీరు బాలాప్రసాద్ ముఖ్యమంత్రికి స్వాగతం చెప్పుతూ మూడవ పంచవర్ష ప్రణాళికలో మంజీరా స్కీమును చేర్చవలెనని ఇందువల్ల ముప్పుందు పెరుగనున్న జంటనగరాల నీరు అవసరాలు పూర్తిచేయడం సాధ్యం కాగలదని లేనిచో ఇబ్బంది ఏర్పడగలదన్నారు.

రూపాయిదొంగనాణాల తయారీ

అరుగురు ఉత్తర భారతీయుల అరెస్టు

విశాఖపట్టణం, డిసెం 9

ఒకరూపాయి దొంగ నాణెముల ఉత్పత్తి చేస్తున్నారని చెప్పబడే అయిదుగురు ఉత్తర భారతదేశీయులు ఇక్కడ అరెస్టు చేయబడినారు. వీరివద్ద 44 దొంగరూపాయలు, వీటిని తయారుచేసే యంత్రి పరికరాలు పట్టుబడినవి వీరిపేర్లు హీరాలాల్, కన్నన్, గంగా, లొటా, జమునా. గతవారం వీరు నాణాల ఉత్పత్తిచేసే స్థావరంపై పోలీసులు దాడిచేశారు.

ఇండియాలోని టెలిప్రింటర్ల తయారీ

ఫ్యాక్టరీ స్థాపనకు సంప్రదింపులు జరుగుతున్నాయని శ్రీ పాటిల్

కొత్తఢిల్లీ, డిసెం 9

భారతదేశంలో టెలిప్రింటర్ల ఫ్యాక్టరీస్థాపనకు ప్రభుత్వం సంప్రదింపుల జరుపుచున్నదని నేడు లోకసభలో ట్రాన్స్‌పోర్టు మరియు కమ్యూనికేషన్లమంత్రి ఎస్. కె. పాటిల్ ఒక ప్రశ్నకు సమాధానమిచ్చారు. ఈ ఫ్యాక్టరీ ఎక్కడ స్థాపించబడాలో ఇంకా తేల్చబడలేదని తొలిపదు సంవత్సరాలలో ఏటా 500 చొప్పున టెలిప్రింటర్ల ఉత్పత్తికి నిర్ణయం తీసుకొనబడినదని ఆ తర్వాత ఏడాదికి వెయ్యి చొప్పున టెలిప్రింటర్ల ఉత్పత్తి సాగగలదని శ్రీ పాటిల్ వివరించారు.

సిబ్బందిఎక్కువపనితక్కువఅని లోకసభలో విమర్శ

పొదుపుకు సమర్థత హెచ్చింపుకు ప్రభుత్వం కృషిచేస్తూనేఉన్నదని కేంద్రహోంమంత్రి సమాధానం

కొత్తఢిల్లీ, డిసెంబర్ 9

ప్రభుత్వ కార్యాలయాల్లో పైళ్ళకట్టలు పేరుకొని పోవడం త్వరగా పనులు తెమలకపోవడాన్ని సరిదిద్దడానికి తీసుకోవలసిన చర్యల గూర్చి లోకసభలో నేడు దాదాపు రెండున్నర గంటల సేపు చర్చ జరిగినది.

భారత ప్రభుత్వపు ఆర్గనైజేషన్ మరియు మెథడ్స్ డివిజన్ వార్షిక నివేదికపై చర్చ సందర్భంగా ప్రభుత్వ కార్యాలయాలలోని రెడ్‌టేపిజం నిర్మూలనకు పలువురు సభ్యులు కొన్ని సూచనల చేశారు. ప్రభుత్వ వివిధ శాఖలు ప్రస్తుతం నిర్వహింపబడుచున్న తీరు తెన్నులపై తమ అసంతృప్తిని వ్యక్తం చేశారు.

ఈ వార్షిక నివేదికపై చర్చను ప్రారంభించిన హెచ్. సి. మాథూర్ [కాంగ్రెస్] ప్రభుత్వపు ఆర్గనైజేషన్ మరియు మెథడ్స్ డివిజన్ పైళ్ళ పరిశీలనను త్వరగా తెమ్మనడానికి తగు సూచనల ఇచ్చేబదులు సెంట్రల్ సెక్రెటేరియట్ యొక్క భాగంగా అది తయారయినదని ప్రభుత్వ శాఖలలో ఉద్యోగులసంఖ్య ఎక్కువగా ఉన్నా పనులు మందకొడిగా నడుస్తున్నాయని విమర్శించారు

వాసుదేవన్ నాయర్ [కమ్యూనిస్టు] వివిధమంత్రిత్వశాఖలలో పనిఎక్కువగా పేరుకొని ఉన్నదని ఫైళ్ళు సదవడం లేదని బాగా పనిచేసే ఉద్యోగులకు బహుమతుల ఇచ్చేపథకాన్ని ప్రవేశపెట్టిన పరిస్థితులు ఏమైనా బాగుపడవచ్చునని అభిప్రాయపడినారు. వీరి సలహాను ఎమ్. సి. జైన్ [కాంగ్రెస్] సమర్థించారు.

కేంద్ర హోంమంత్రి పండిత్ పంత్ ఫైళ్ళ పరిశీలనలో ఆలస్యాన్ని నిర్మూలించాలన్న సభ్యుల అభిప్రాయాలతో ఏకీభవించారు. ప్రభుత్వం రెడ్‌టేపిజం నిర్మూలనకు ఏయేచర్యలు తీసుకొన్నది తెలిపారు. ఈ సందర్భంగానే ఎక్కువమంది జాయింట్ సెక్రెటరీ నియమింపబడినారని పరిపాలనా సామర్థ్యాన్ని పెంపొందించడమనేది నిరంతరంగా సాగేకృషి అని ప్రభుత్వం పెక్కు సమర్థత మరియు పొదుపుకమిటీల ఏర్పరచినదని వివరించారు. మన దేశంలో ప్రభుత్వ వ్యవస్థపై చేయబడే వ్యయం మిగతా దేశాలతోపోలిచూచిన చాలా తక్కువని అమెరికా పరిపాలనా నిపుణుడు డాక్టర్ ఆపల్ బే ఈ అంశాన్ని ప్రశంసించాడుగూడా నని సూచించారు.

తెనడాచే ప్రజాచైనా పరిగణన

పరిశీలనలో ఉన్నదని విదేశాంగ మంత్రి

అట్టావా డిసెం 9.

కెనడా విదేశాంగవ్యవహారాలమంత్రి సిడ్నీస్మిత్ కమ్యూనిస్టుచైనాను గుర్తించే విషయమై తమ ప్రభుత్వం పూర్వ విధానాన్ని పునఃపరిశీలించుకొంటున్నదని నేడు పేర్కొన్నారు.

అతే తమ ప్రభుత్వం నవచైనా పరిగణనకు నిర్ణయించినదని తాము వెల్లడించలేదం లేదని చైనాను గుర్తించే విషయమై కెనడా మంత్రివర్గం ఏకాభిప్రాయాన్నే కల్గి ఉన్నదని వివరించారు వీరు.

కాలువనీటి వివాదంలో పాకిస్తాన్‌తో చర్చలు

ఎడతెగకుండా కొనసాగడం ఇండియా అభిమతంకాదని లోకసభలో వివరణ

హైదరాబాద్, డిసెం 9

పాకిస్తాన్‌తో యిక అంతూ పంతూ లేకుండా కాలువనీటి వివాదంపై చర్చల్ని కొనసాగించాలని ఇండియా భావించడం లేదని ఇరిగేషన్ శాఖ ఉపమంత్రి శ్రీ హైసుక్‌లాల్‌హాథి నేడు లోకసభలో శ్రీ డి. సి. శర్మ ప్రశ్నకు జవాబిస్తూ తెలియజేశారు.

ఈ చర్చలు ఎంతకాలం సాగుతాయి? వీటికి అంతంలేదా? అని శ్రీశర్మ ప్రశ్నించగా డిసెంబర్ 2న వాషింగ్‌టన్‌లో చర్చలు మళ్ళీ ప్రారంభమైనవనీ, సహజంగా ఇండియాకు ఈ చర్చలు ఎడతెగకుండా కొనసాగడం యిష్టంలేదనీ ఆయనన్నారు

ప్రపంచ బ్యాంక్ కొత్త పథకాన్ని దేనీ సూచించలేదని ఆయనన్నారు. 1948 నాటికి నీటి సరఫరాను నిలిపివేస్తామని చెబుతున్నామనీ. అప్పటికి నిర్మాణం పూర్తికాగల రాజస్థాన్ కాలువలకు ఆ నీరు తరలించబడుతుందనీ. యీ నిర్ణయాన్ని పాకిస్తాన్ ప్రభుత్వానికి ప్రపంచ బ్యాంకుకూ స్పష్టం చేశామనీ ఆయనన్నారు.

రాజస్థాన్‌లో సోషలిస్టు సత్యాగ్రహం

పోలీసుల ప్రవర్తనపై విచారణజరుపాలని అభ్యర్థన

హైదరాబాద్, డిసెం 9

రాజస్థాన్‌లో సోషలిస్టు సత్యాగ్రహులపై పోలీసులు అమానుషముగా ప్రవర్తిస్తున్నారని ఈవిషయమై వెంటనే విచారణ జరుపాలని భారత సోషలిస్టుపార్టీ అభ్యర్థించింది. ఇంతవరకు రాజస్థాన్‌లో ప్రారంభించబడిన సోషలిస్టు సత్యాగ్రహంలో 550 మంది అరెస్టుచేయబడినారు.

కేరళ మంత్రుల కార్ల అటకాయింపు

ఐదుగురి అరెస్టు

త్రివేండ్రం, డిసెం 9

నేటి ఉదయం శాసనసభకు వెడుతున్న న్యాయశాఖామంత్రి శ్రీ వి. ఆర్. కృష్ణఅయ్యర్, పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ టి.ఏ. మజీద్‌ల కార్లను పికెటింగ్ జరిపిన ఐదుగురిని పోలీసులు అరెస్టు చేశారు.

ప్రభుత్వ ఆహార విధానానికి నిరసనగా డిసెంబర్ 1 నుండి కెరల్యూషనరీ సోషలిస్టుపార్టీ ప్రారంభించిన ఉద్యమ సందర్భంగా యీ పికెటింగ్ జరిగింది

ప్రాంతీయ బిల్లులు

స్పీకర్ రూలింగ్

హైదరాబాద్, డిసెం 9

శాసనసభలో ప్రవేశపెట్టబడు యే ప్రాంతీయబిల్లు అయినా సెలక్టుకమిటీ పరిశీలన అనంతరం ప్రాంతీయ కమిటీకి నివేదింపబడవలెనని స్పీకర్ శ్రీ ఎ. కాళేశ్వరరావు గారు రూలింగ్ యిచ్చారు

దొంగలచేత 6 గురి వధ

భోపాల్, డిసెం 9

రుండ్‌కపురా గ్రామంలో ఒక శవ ఊరేగింపుపై బందిపోటుదొంగలగుంపు కాల్పులు సాగించడం వలన ఆరుగురు చనిపోయారు, మరో ముగ్గురికి గాయములు తగిలాయి

పదులలో సవ్యమైన మార్పు వచ్చినా రాకున్నా రాంతో నిమిత్తంలేకుండా మనం సరియైన పథంలోపోవలసినదే నని అది మనబలానికి చిహ్నం కాని బలహీనతకు కాదని పేర్కొన్నారు

సెలక్టు కమిటీకి భూదానం బిల్లు

శాసన మండలిచేకూడ నివేదన

హైదరాబాద్, డిసెం 9

ఆంధ్రప్రదేశ్ శాసన మండలికూడ శాసన సభకువలె ఆంధ్రప్రదేశ్ భూదాన, గ్రామదాన బిల్లు, హైదరాబాద్ కమతాల చీలికల నిరోధం, సమీకరణ (ఆంధ్ర ప్రదేశ్ విస్తరణ) బిల్లులను ఉభయ సభ సభ్యులతో కూడిన రెండు సెలక్టు కమిటీలకి పంపడానికి నిర్ణయించినది. కమిటీలలో శాసన సభ సభ్యులు 15 గురు, శాసన మండలి సభ్యులు 5 గురు ఉంటారు.

రెవిన్యూమంత్రి శ్రీ కళా వెంకటరావు భూదానం బిల్లును ప్రతిపాదిస్తూ భూదానోద్యమం అహింసామార్గంలో శాంతియుతంగా విప్లవాన్ని సాధిస్తున్నదన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో 461 గ్రామదానాలు 241000 ఎకరాల భూమిని 16,599 గురు దాతలు దానంచేశారనీ 62,000 ఎకరాల భూమి 18,142 కుటుంబాలకు పంచబడిందనీ ఆయన వివరించారు. ఒక వ్యక్తి ప్రారంభించిన ఉద్యమానికి సంబంధించిన యీ శాసనం అద్వితీయమైనదన్నారు.

శ్రీ గుట్టా రాజారావు(సోషలిస్టు) చర్చను ప్రారంభిస్తూ తాను భూదానోద్యమాన్ని బలపరుస్తున్నా, యీ విషయంలో ప్రభుత్వం ఛార్జిని తీసుకోవడం ఎందుకో అర్థం కావడం లేదన్నారు. భూదాన బోర్డుద్వారా పంపిణీ జరిగితే పక్షపాతం చూపబడుతుందన్నారు. ఆ పనిని భూదాన కార్యకర్తలకే విడువాలి.

శ్రీ పి. శ్రీరామమూర్తి (స్వ) భూమి పంపిణీలో ప్రభుత్వ జోక్యం కూడదన్నారు. శ్రీమతి కడప రామసుబ్బమ్మ (నామినేటెడ్), శ్రీమతి జాస్తి సీతామహాలక్ష్మి [స్వ], శ్రీ చీకటి పరుశురాం నాయుడు, శ్రీ శీలం సిద్దారెడ్డి, శ్రీ బి. ఆదినారాయణరావు [కాం] బిల్లును ఆహ్వానించారు. భూమి విశాలం విషయమై జాగీర్దార్ ఉత్కర్షకు వ్యతిరేకంగా అపీలుచేసే అవకాశం ఉండాలని శ్రీమతి సీతామహాలక్ష్మి అన్నారు.

శ్రీ కాళోజి నారాయణరావు (స్వ) అనేక పనులతో సతమతమవుతున్న ప్రభుత్వం యీబాధ్యతను మీద వేసుకోవడం ఎందుకని ప్రశ్నించారు.

శ్రీ డి. వి. సుబ్బశాస్త్రి (స్వ) భూదాన భూమి పంపిణీకి తాలూకా కమిటీలను ఏర్పాటుచేయాలన్నారు.

రెవిన్యూమంత్రి సమాధానం చెబుతూ బోర్డును ఏర్పరిచిన తరువాత భూమి పంపిణీతో యిక ప్రభుత్వానికి సంబంధం ఉండదన్నారు. ప్రభుత్వం తనకు కావలసినవారికి భూమియివ్వాలంటే తమవద్దే 81 లక్షల ఎకరాల భూమి ఉందన్నారు.

హైదరాబాద్ భూములసమీకరణ విస్తరణబిల్లును మంత్రి ప్రతిపాదిస్తూ వ్యవసాయాభివృద్ధికి అధికోత్పత్తికి భూమి తునకలుకావడాన్ని నిరోధించి కమతాలను సమీకరించవలసిన అవసరం ఉందన్నారు.

శ్రీ గంగారెడ్డి, శ్రీ గుర్వారెడ్డి, శ్రీఆగుట్ల లక్ష్మీనరసింహారెడ్డి (కమ్యూనిస్టు) బిల్లును వ్యతిరేకించగా శ్రీ జె. రఘోత్తమరెడ్డి, శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య, శ్రీ నీలం సిద్దారెడ్డి (కాం) బిల్లును అహ్వానించారు.

రైతు సేద్యంవలన జీవించేటట్లు చేయడమే మన అభిమతమనీ అందుకు దోహదంచేయడానికే యీబిల్లుఉద్దేశించబడిందనీ తన సమాధానములో మంత్రి అన్నారు.

శాసన మండలి తరపున సెలక్టు కమిటీలో (భూదానంబిల్లు) శ్రీదామోదర రమాకాంతరావు, ఇర్ని లింగయ్య, పర్వుద్దీన్, ఆకుల లక్ష్మీనరసింహారెడ్డి జాస్తి సీతామహాలక్ష్మి ఉంటారు

మండలి ఆర్థికమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ప్రతిపాదించిన ఆంధ్రప్రదేశ్ సాధారణ అమ్మకపన్ను (ద్వితీయ సవరణ) బిల్లు ఆంధ్రప్రదేశ్ అమ్మకంపన్ను వెలికేషన్ బిల్లును కూడా ఆమోదించినది. ఈబిల్లుల్ని శాసన సభ లోగడనే ఆమోదించినది.

సరిహద్దు సంఘటనల పట్ల ఇండియా వైఖరి

బలహీనతకు చిహ్నంకాదని విదేశాంగవ్యవహారాల చర్చకు సమాధానమిస్తూ ప్రధాని వివరణ

కొత్తఢిల్లీ, డిసెంబర్ 9

ఇతర దేశాలతో కూటముల కట్టకుండా శాంతిసాధనకు భారతదేశం అనుసరిస్తున్న విధానం ప్రపంచపరివ్యాప్తంగా మనపై సదభిప్రాయాన్ని సామరస్యాన్ని పెంపొందింపచేస్తున్నదని నేడు విదేశాంగ విధానంపై చర్చను సమాప్తంచేస్తూ ప్రధానినెహ్రూ అన్నారు,

లోకసభ ప్రభుత్వ విదేశాంగ విధానాన్ని ప్రధాని సమర్థనం విన్నతర్వాత ఆమోదించినది.

ఆసియా కానివ్వండి, యూరోపు లేక అమెరికా లేక మరొక దేశమైనా వెళ్ళినవారికి భారతదేశంపేరు శాంతి కాముక రాజ్యంగానే వినరాగలదని మన ప్రభుత్వ విదేశ విధానముగూర్చి అంతటా సదభిప్రాయమే ఉన్నదని నెహ్రూ వివరించారు.

"మనవిదేశాంగ విధానాన్ని నెహ్రూ విధానమని అనడం సముచితంకాదు. ఇది ఏకక్క వ్యక్తి రూపొందించినది కాదు. మనదేశ పరిస్థితులు పూర్వ సాంప్రదాయాలు భారతీయ మనస్తత్వం సంస్కృతి మన స్వాతంత్ర్య పోరాట విధానం మొదలగు అన్నిప్రభావితలసమాహారమే వీనిచిహ్నమే భారతీయ వైదేశిక రాజనీతి."

విదేశాంగ మంత్రిగా ఎవరున్నా ఏపార్టీ అధికారంలో ఉన్నా ఇట్టి విదేశాంగ విధానమే మనకు ఉండగలదని తాము చెప్పడం సాహసం కాబోదన్న ప్రకటనపై సభ్యులు హర్షధ్వానాల చేశారు- దేశపు సైనిక సంపత్తి ఆయుధబలం మిన్నగా ఉన్నందున నిర్ణయాలు సరియైనవి నిర్దోషములు అనిఅంటే తాము ఒప్పుకోబోమని ప్రధాని వివరించారు- భారత దేశం కామన్‌వెల్తులో ఉండటాన్ని సమసమర్థిస్తూ ఇందువల్ల నష్టాలేమీ లేవని తగు ప్రయోజనాలు కలవన్నారు. పాకిస్తాన్‌తో తరుచుగా రేగుతున్న సరిహద్దు సంఘటనల ప్రస్తావిస్తూ భారతప్రభుత్వం పాకిస్తాన్‌తో ఎంత సవ్యంగా వ్యవహరింప చూస్తున్నప్పటికీ ఆ పక్షంలో మంచి మార్పు కానరావడం లేదన్నారు. ఎదుటి

పంచాయత్ సమితులు, జిల్లా పరిషత్తుల బిల్లు

డిస్ట్రిక్ట్‌బోర్డులస్థానే నిర్మాణానికి అసెంబ్లీలో బిల్లు ప్రతిపాదన

హైదరాబాద్, డిసెంబర్ 9

ప్రస్తుత జిల్లాబోర్డుల స్థానేజిల్లాపరిషత్తులు మరియు పంచాయత్ సమితుల నిర్మాణాన్ని ప్రతిపాదించే బిల్లును నేడు రాష్ట్ర శాసనసభలో ప్లానింగ్ మంత్రి వి. బి. రాజుగారు ప్రవేశపెట్టారు

ప్రస్తుతం జిల్లాబోర్డులు కలిగిఉన్న అధికారాలను ఈబిల్లు పంచాయత్ సమితులకు జిల్లా పరిషత్తులకు సంక్రమింపచేస్తున్నది ఈబిల్లుద్వారా అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణలో ప్రభుత్వము ప్రజలకు ఎక్కువ భాగస్వామ్యాన్ని ఇస్తున్నదని ప్లానింగ్ మంత్రి వి. బి. రాజుగారు అన్నారు దీని ఆశయాలను ఉద్దేశాలను వివరించారు

తర్వాత ప్రతిపక్షనాయకుడు పి సుందరయ్య ఈబిల్లుపై చర్చనుప్రారంభిస్తూ అధికారాన్ని వికేంద్రీకరించేందుకు మారుగ ఈబిల్లు కేంద్రీకరింపచేస్తున్నదని విడిచిలకు కలక్టర్లకు విస్తృతాధికారాలను ఇవ్వడాన్ని తాము వ్యతిరేకిస్తున్నామని అన్నారు.

ఈబిల్లు అభివృద్ధికరమైన శాసనం కాదని దీనిని అనుసరించి ఏర్పరచబడే పంచాయత్ సమితులు జిల్లాపరిషత్తులు కార్యనిర్వహణ అధికారాలు లేక కేవలం సలహాఇచ్చే సంస్థలుగాతయారు కాగలవని అభిప్రాయపడినారు శ్రీసుందరయ్య ఈకొత్తబిల్లుకన్నా పెక్కువిషయాలలో పూర్వపు జిల్లాబోర్డుల శాసనమే బాగున్నదని అన్నారు.

శ్రీ పి ఎన్. అప్పారావుగారు ప్రభుత్వం ఉద్యోగబృందాన్ని పంచి దానిపై ఖర్చుచేయదలచే మొత్తాన్ని రోడ్లు కాలువల పెంపొందించుటకు వినియోగ పరచాలన్నారు. పి గున్నయ్య ప్రసంగిస్తుండగా నేటిసభా సమావేశం ముగిసినది

ఇరిగేషన్ పనుల ప్రజా సంస్థలు చేపట్టాలి

హైదరాబాదు జిల్లా ఇరిగేషన్ మహాసభలో మంత్రి జె. వి. నరసింగరావు సలహా

హైదరాబాద్, డిసెంబర్ 9

కాంట్రాక్టర్ల స్థానే పంచాయత్‌లుగాని ఇతర ప్రజాసంస్థలుగాని ఇరిగేషన్ పనుల చేపట్టడం తగునని రాష్ట్ర విద్యుచ్ఛక్తి ఇరిగేషన్ శాఖలమంత్రి శ్రీ జె. వి. నరసింగరావుగారు అభిప్రాయపడినారు.

కలక్టర్ ఆఫీసులో హైదరాబాద్ జిల్లా తొలి ఇరిగేషన్ మహాసభను ఇటీవల ప్రారంభిస్తూ వీరు, పంచవర్ష ప్రణాళిక ఆదర్శాల సాధనకై ప్రజలు అధికారులు టెక్నీషియన్‌లు కలసి పనిచేయాలని అన్నారు. ఆయాప్రాంతాల ఇరిగేషన్ సమస్యలను ఇబ్బందులను తెలుసుకొనడానికి సిస్సందేహంగా తోడ్పడగలవని అన్ని జిల్లాలలోను వచ్చేనెల 15 వ తేదీలోగా ఇట్టి సభలు జరుపాలని శ్రీ నరసింగరావు గారు అన్నారు హైదరాబాద్ జిల్లాలో 1958 నవంబర్ మొదటి తేదినుండి పథ్నాలుగు గ్రామాలకు విద్యుచ్ఛక్తి సరఫరా చేయబడుతున్నదని ప్రభుత్వం భారత సేవక సమాజ్‌లాంటి ప్రజా సంస్థలకు రు. 15 లక్షల వరకు పనుల ఇవ్వదలుస్తున్నదని సూచించారు.

కాశీ విశ్వ విద్యాలయం

త్వరలో మరి 8 కళాశాలలను తెరచుట

న్యూఢిల్లీ, డిసెం 9

విద్యామంత్రి డా॥ శ్రీమాలి నేడు రాజ్యసభలో కొద్ది రోజులలో కాశీ విశ్వవిద్యాలయపు ఇంకొక మూడు కళాశాలలు తెరువబడగలవని నిన్న తెరువబడిన 8 కళాశాలలందు యథాప్రకారం తరగతులు నిర్వహింపబడగలవని తెలిపారు.

అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనము
హైదరాబాద్
ప్రకటన
1959 డిసెంబర్ 19 వ తేది సా॥ 5-00 గం॥ వరకు హోటళ్ళకు మరియు తలన్‌ఘర్‌కు దరఖాస్తులు అంగీకరించబడును. ప్రదేశములు 1958 డిసెంబర్ 20 వ తేది సా॥ 4-00 గం॥ వేలం వేయబడును వేలం మొదలుపెట్టుటకు 2 గంటల పూర్వము ప్రతి హోటల్‌కు రు. 1,500/- నెం. 1 మరియు 2 తలన్‌ఘర్‌కు రు. 1,000/- ఇతర తలన్‌ఘర్‌లకు ప్రతిదానికి రు 150/- డిపాజిట్ చెల్లించినట్టివారు మాత్రము వేలంలో పాటపాడవచ్చును
1. ఐస్‌క్రీమ్- కూల్‌డ్రింక్‌పాపులు, పాన్‌పాపులు మరియు సైకిల్ స్టాండ్‌లకు దరఖాస్తులు 1958 డిసెంబర్ 20 వ తేది సా॥ 5-00 గంటల వరకు అంగీకరించబడును వీటి ప్రదేశములను 1958 డిసెంబరు 21 వ తేది సా॥ 8-00 గం॥ ఎగ్జిబిషన్ కార్యాలయమునందు వేలం వేయబడును. వేలం మొదలు పెట్టుటకు 2 గంటల పూర్వము ఐస్‌క్రీమ్ మరియు కూల్‌డ్రింక్ పాపులకు ప్రతిదానికి రు. 2 0/- ప్రతి పాన్‌పాపుకు రు 5/- సైకిల్ స్టాండుకు ప్రతిదానికి రు. 1 00/- డిపాజిట్ చెల్లించినట్టివారు మాత్రమే వేలంలో పాటపాడవచ్చును.
8. వేలంలో గెలుపొందిన పాటదారులు వేలం ప్రదేశమున పూర్తి డబ్బు చెల్లించవలెను. లేకయెడల అట్టి ప్రదేశములను తిరిగి వేలం వేయబడును. వేలం యొక్క నిబంధనలు, పరతులను ఎగ్జిబిషన్ కార్యాలయమునుండి పొందవచ్చును (ఫోన్: నెం 4553).

QUALITY DYEING by Expert From BOMBAY
Fashions ELECTRIC DRY-CLEANERS
KINGSWAY, PARKLANE, RESIDENCY, HAMPALLY, NAYAPUL, KACHIGUDA

యూనివర్సిటీ మజ్దూర్ సంఘం

నాయకత్వంపై విశ్వాసం ప్రకటన

హైదరాబాద్, డిసెం 9

యూనివర్సిటీ మజ్దూర్ సంఘం తమ అధ్యక్షులు బి. ఎస్. మహాదేవ్ సింగ్, ప్రధాన కార్యదర్శి టి. గోవిందసింగ్‌ల నాయకత్వంపట్ల విశ్వాసాన్ని ప్రకటించింది ఈసంఘం మన్నయ్య పహాలీబోర్డింగ్‌లను ఉపాధ్యక్షులుగాను, వెంకటేశంను సహాయ కార్యదర్శిగాను ఎన్నుకొన్నది.

PHONE No. 4097.
క్రొత్త తకముల వస్త్రముల కొరకు
నీలకంఠం సన్సు
N. NARSIMLU CLOTH MERCHANT
SULTAN BAZAR, HYDERABAD A.P.

పరిశ్రమల నిర్వహణలో కార్మిక భాగస్వామ్యం

వచ్చేయేడు రెండు ప్రభుత్వ పరిశ్రమల్లో ప్రవేశపెడతారట

న్యూఢిల్లీ, డిసెం 9

పరిశ్రమల నిర్వహణలో కార్మిక భాగస్వామ్య పథకాన్ని వచ్చే సంవత్సరం రెండు ప్రభుత్వ పరిశ్రమల్లో ప్రవేశపెట్టడం జరుగుతుందని నేడు లోకసభలో పరిశ్రమల మంత్రి శ్రీ మనుభాయిషా చెప్పారు. ఆ పరిశ్రమలింకా నిర్ణయింపబడలేదట. ఈ పథకం గత జులైలోనే బెంగుళూరులోని మెషిన్‌టూల్ ఫ్యాక్టరీలో అమలు పరిచారు.

పరిశ్రమల్లోని కార్మికులకు సాంఘిక భద్రతను సమకూర్చే వ్యవహారాన్ని సమాలోచించేందుకు వచ్చే నెలలో పరిశ్రమల యజమానుల సమావేశాన్ని తాను ఏర్పాటు చేస్తున్నట్లు మరో ప్రశ్నకు కార్మికమంత్రి శ్రీ జి-ఎస్—నందా చెప్పారు. ప్రభుత్వ పరిశీలక బృందం తయారు చేస్తున్న సాంఘిక భద్రతానివేదిక త్వరలోనే ప్రభుత్వాని కందుతుందనీ పార్లమెంటుకు నివేదించబడుతుందనీ కూడా ఆయన అన్నారు-

ప్రెసిడెంట్

ఇది, మృదువుగాను దృఢముగాను వుండి చిరకాలము మన్నుతుంది.

PRESIDENT
FOUNTAIN PEN
Sold Everywhere
25

రెడ్డి అండ్ కో. స్థాపితము 1920 రిజిష్టర్డు
శ్రీకృష్ణాశ్రమము గోపాలపురం H.O. సూర్యాపేట తాలుకా నల్గొండ జిల్లా
బాల్లి, మేహపొడి, చర్మ, సుఖ, వ్యాధులకు, గ్యారంటీ చికిత్స
కేట్లాగు సలహా ఉచితం

బ్రాంచి ఆఫీస్
8660, కింగ్స్‌వే, సికింద్రాబాద్

16 వ సంయుక్త వారము

ఆర్ ఆర్ పిక్చర్సువారి
కార్తవరాయనికథ
టైటిల్ రామన్న
తా: ఎన్. టి రామారావు, సావిత్రి
రమణారెడ్డి, గిరిజ, కన్నాంబ.
రీగల్
హైద్రాబాద్.
సెలక్టు
బొల్లారం
[కర్నాటకఫిలిమ్స్ విడుదల]
Trupix)

విళంబి సం॥ కార్తీక అమావాస్య రా 10-59 అనూరాధ ఉ 9 95 వ 2-39 మౌ: 4-6 వరకు (శాలివాహన శకము: 1880) 1958 డిసెంబర్ 10 బుధవారము.

స్వేచ్ఛ

"ఒక గ్రామమునుండి మరొక గ్రామమునకు తమకవసరమగు సరకులను ఎగుమతి దిగుమతులను చేసుకొనుటలో ఆ గ్రామము సంపూర్ణ స్వేచ్ఛ గలిగి యుండవలెను. అట్టి సంపూర్ణ సదవకాశమును ఆ యా గ్రామస్థులు పొందుటకు ప్రయత్నించి సాధించుటే వారి కర్తవ్యము."

--- వినోబా.

గోలకొండ పత్రిక

ఫోన్. నెం. 3280

1958 డిసెంబర్ 10 బుధ వారము

ఆంధ్రప్రదేశ్ సరిహద్దు మహాసభలు

రాజధాని నగరములో యీ వారము ఆంధ్రప్రదేశ్ సరిహద్దు మహాసభలు జరిగినవి. ఈ సభలతోపాటు రాష్ట్రేతరాంధ్ర మహాసభలుకూడ జరిగినవి. ఈ రెండు సభలలోను పెద్దలుపసంగించియున్నారు. సమస్యలపై తీర్మానాలు చేయుట జరిగినది. ఈ వివరాలు అన్నియును పత్రికలలో ప్రకటితమైనవి.

రాష్ట్రేతరాంధ్ర మహాసభకు సంబంధించినంత మట్టుకు చిక్కుసమస్య లేమియును లేవనియే చెప్పవలెను. ఆంధ్రులు వివిధ రాష్ట్రాలలో వివిధ వృత్తులను అవలంబించి అధిక సంఖ్యలో నివసించుచున్నారు. వీరి విషయమై ప్రత్యేకమైన యిబ్బందులు యేమియునులేవు. తదుమాతృభాషలో ప్రాథమిక విద్యా సౌకర్యాలు మొదలైన కొన్ని యేర్పాటులు కావలెనని వీరుకోరుట సహజమే. ఈ కోరిక తీరుటలో చెప్పదగిన ప్రతిబంధకాలు యేమియును లేవని తోచుచున్నది. రాష్ట్రపునర్విభజన సంఘమువారు 1956 వ సంవత్సరమున సమర్పించిన నివేదికలో వివిధరాష్ట్రాలలో నివసించుచున్న అల్పసంఖ్యాక భాషావర్గాలవారి కొరకు చేయవలసిన విద్యాభ్యాస సౌకర్యాలనుగూర్చి విపులముగా సూచనలు గావించియున్నారు. భారతప్రభుత్వము యీ సూచనలను ఆ మేరకు దించి వీని అమలు యేర్పాటుల పర్యవేక్షణకొరకు ఒక ప్రత్యేక కమిషనర్‌ను నియమించియున్నది. ఈ సూచనలు అమలు గావించుటకు రాష్ట్ర ప్రభుత్వాలకు యే విధమైన ఆక్షేపణలు ఉండరాదు. అవసరమని తోచినచో, కమిషనర్‌కు తగిన సలహాలను ఇచ్చుటకొరకు ఒక సలహా సంఘమును భారతప్రభుత్వము యేర్పాటు చేయవచ్చును. కమిషనర్‌కు సహాయార్థము ఇప్పుడు ఉన్న గ్రూప్ డిప్యూటీ కమిషనర్‌లను అవసరమని తోచినచో నియమించవచ్చును. రాష్ట్రేతర ప్రాంతాలలో తెలుగువారి విషయమై యేవిధమైన ఆందోళనకు అవసరములేదు వివిధరాష్ట్రాలలో నివసించు తెలుగువారు కూడ ఆ ప్రాంతపు భాషను నేర్చుకొని, అక్కడి ప్రజలతో కలసిమెలసి, సమైక్యతతో వ్యవహరించవలసి యుండును.

సరిహద్దు సమస్యలను గూర్చి కూడ నిర్మాణాత్మకముగా ఆలోచించ వలసియుండును. ఈ విషయమై ఆందోళన వలన, అలజడి వలన, ఉద్యమాలను లేవదీయుట వలన ఫలితాలు యేమియును కలుగజాలవు. ఆంధ్రప్రదేశ్‌ను పొరుగు రాష్ట్రాలతో ముఖ్యముగా, ఒరిస్సా, మద్రాసు, మైసూరు, మధ్య రాష్ట్రాలతో పరిష్కరించుకొన వలసిన సరిహద్దు సమస్యలు కలవు. సరిహద్దు ప్రాంతాలనుగూర్చి ఆంధ్రప్రదేశ్‌కు సరియైన న్యాయము కలుగలేదు. విశాలాంధ్రయేర్పాటుసందర్భమున ఇందుకొరకు కృషిచేసినవారు రాష్ట్రావాంఛయొక్క తొందరలో సరిహద్దు ప్రాంతాలపరిష్కారమునుగూర్చి తగినకృషి చేయలేదు. జరిగినదేదో జరిగినది. గతజల సేతుబంధనమును గూర్చి విచారించవలసిన ఆవశ్యకత లేదు. శాంతముగా, ఓపికతో, నిర్మాణాత్మక దృక్పథముతో సరిహద్దు సమస్యలన పరిశీలించి పరిష్కరించుకొనుటకు కృషిచేయవలెను. ఈ విషయమై ప్రభుత్వ స్థాయిలో వ్యవహారము జరుగుట మంచిది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వముజోనల్ కౌన్సిల్ ద్వారాను మరియు ఇతర విధాలుగను యీ సమస్యలను పరిష్కరించుటకు కృషిచేయవలెను. సరిహద్దు సమస్యలపరిష్కారము ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వముయొక్క ముఖ్యబాధ్యతయై యున్నది.

ఆంధ్ర మద్రాసు సరిహద్దులనుగూర్చి పటాస్కర్‌గారు యిచ్చిన తీర్పు ఆంధ్రులలో అసంతృప్తిని కలిగించినదను సత్యము ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము గమనించవలెను. సరిహద్దు మహాసభలు చేసిన తీర్మానాలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము గమనించవలెను. సరిహద్దు నిర్ణాయక సంఘమును కేంద్ర ప్రభుత్వము చేత యేర్పాటు చేయించి యీ సరిహద్దు సమస్యలను శాంతియుతముగా న్యాయముగా, శాశ్వతముగా పరిష్కరింపజేయుటకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము శ్రద్ధవహించి కృషిచేయవలసి యుండును.

టాగూర్ శత జయంత్యుత్సవాలు

ప్రత్యేక పుస్తకాల ప్రచురణ

న్యూఢిల్లీ, డిసెంబరు 8

టాగూర్ శత జయంత్యుత్సవ పందర్భంలో, ఆయన రచనల ప్రచురణ కార్యక్రమం ఎంతవరకూ సాగిందని లోక్‌సభలో శ్రీ డి. సి. శర్మ అడిగిన ప్రశ్నకు కేంద్ర శాస్త్ర పరిశోధనల సాంస్కృతిక వ్యవహారాలశాఖ ఉపమంత్రి శ్రీ మనోమోహన్‌దాస్ యీ వివరాలు అందజేశారు.

(1) 'ఏకోత్తరశతి' అన్న రవీంద్రనాథ టాగూరు గేయ సంపుటి (వంగ భాషలో ఆయన రచించిన 101 గేయాలు టీకతో సహా) దేవనాగరి లిపిలో ప్రచురితమయింది. (2) 500 పాటల దేవనాగరి వ్రాతప్రతి యిప్పుడు ముద్రణలో వుంది. (3) వ్యాసాలు ప్రయాణ విశేషాలు, లేఖలూ యీ మొదలయిన రచనలతో మూడు సంపుటాల ఎడిటింగు పని 1958 వ సంవత్సరాంతానికి పూర్తి అవుతుంది (4) 21 కథానికలను పార్లమెంటు సభ్యుడు, శ్రీ మామావరేర్కర్ మరాఠీ భాషలోకి అనువదించారు. అది ముద్రణకు సిద్ధంగా వుంది. (5) 21 కథానికలను నేపాలీ భాషలోకి అనువదించే పని చేపట్టారు.

దేశ పునర్నిర్మాణంలో స్త్రీల గురుతర బాధ్యత

శ్రీమతి ఇందిరా గాంధీ విజ్ఞప్తి

గోలిశెట్టి పాలయం, డిసెం 8

కాంగ్రెసు వర్కింగ్ కమిటీ సభ్యురాలు శ్రీమతి ఇందిరా గాంధీ నిన్నయిక్కడ టి. ఎన్. సి. సి. మహిళా కాంగ్రెసు విభాగానికి ప్రారంభోత్సవం చేస్తూ స్త్రీలు ప్రజా వ్యవహారాలలోమరింత ఎక్కువ పాత్రను తీసుకొని దేశఆర్థిక పునరుద్ధరణకు పురుషులతో భుజం భుజం కలిపిపనిచేయాలని ఉద్బోధించారు-

ప్రజాజీవనంలోనిఉదిక్తతల్ని తగ్గించడానికి స్త్రీలు తగినవారనీ అందువలన వేటి ప్రపంచంలో వారు నిర్వహించవలసిన పాత్ర చాలా ఉందనీ ఆమె అన్నారు.

స్త్రీలు అధిక సంఖ్యలో కాంగ్రెసులో చేరి స్వాతంత్ర్యాన్ని సాధించిన తరువాత ప్రజలపై పడిన బాధ్యతల నిర్వహణలో చురుగ్గా పాల్గొనాలని ఆమె అన్నారు.

పంచాయితీలు, మునిసిపాలిటీలలో స్త్రీలకు తగు ప్రాతినిధ్యం యివ్వాలనిరోరుతూ ఒక తీర్మానం ఆమోదించబడింది. ఎక్కువ మంది స్త్రీలను సభ్యురాండ్రుగా చేర్చించుమని కాంగ్రెసు కార్యకర్తల్ని కోరుతూ మరో తీర్మానం ఆమోదించ బడింది.

.....

తాతాకంపెనీ, అజంజాహి మిల్లుల్లో రాష్ట్ర ప్రభుత్వ వాటాల హెచ్చింపు

హైదరాబాదు, డిసెంబర్ 8

తాతాలోకోమోటివ్ - ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ కంపెనీలో కొత్త సాధారణ వాటాలు 9227వరకూ కొనాలనీ అందుకై రు. 922000 లు ఖర్చు కాగలదనీ కోరుతూ నేడుఆర్థికమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి శాసనమండలిలో సప్లిమెంటరీగ్రాంట్లకై డిమాండు ప్రవేశపెట్టారు.

మరో లక్షా 80 వేలు హెచ్చించి అజంజాహి వస్త్రపు మిల్లు (వరంగల్)లో ప్రభుత్వ వాటాలను కూడా ప్రస్తుతపు 32 శాతంనుండి 41 శాతము వరకుపెంచడానికి ప్రభుత్వం ఉద్దేశించి లాంఛనప్రాయంగా రు. 100 మంజూరు చేయాలని కూడా సప్లిమెంటరీ డిమాండు ప్రవేశ పెట్టబడింది.

తాతాలోకోమోటివ్ ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ కంపెనీవారు వాటా మూలధనాన్ని 7 కోట్ల నుండి 10 కోట్లకు పెంచ నిర్ణయించారు. అంతే కొత్తగా వందేసి రూపాయల విలువగల 9 లక్షల సాధారణ వాటాలను పెంచారు. మునుపటి హైదరాబాద్ ప్రభుత్వం ఆ కంపెనీలో 26700 వాటాలను కలిగి ఉంది. తర్వాత ప్రభుత్వాలు 16020 కొత్త వాటాలు కొనడానికి వీలుంది. భాషలవారీగా మిగిలిన వాటాలను బొంబాయి, మైసూరు ప్రభుత్వాలకు వదిలి తన భాగానికి వచ్చిన 9227 వాటాలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కొననిశ్చయించింది.

—...

ఆంధ్రప్రదేశ్ యువజన సమాఖ్య

విజయవాడ, డిసెం 9

ఆంధ్రప్రదేశ్ యువజన సమాఖ్య ఆర్గనైజింగు కమిటీ సమావేశం డిసెంబరు 4వ తేదీన విజయవాడలో శ్రీ యల్-ఎ- చౌదరిగారి అధ్యక్షతన జరిగింది.

ఏలూరులో ఈనెల 20, 21 తేదీలలో జరుగు ఆంధ్రప్రదేశ్ యువజన సదస్సు ఏర్పాట్లపై ఆహ్వాన సంఘం వారి రిపోర్టును పరిశీలించటం జరిగింది.

సదస్సుకు శ్రీయుతులు సి రాజగోపాలాచారి, ప్రొఫెసర్ హీరేన్ ముఖర్జీ యం- పి-, శ్రీ నూకలరామచంద్రారెడ్డి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు కార్యదర్శి, డాక్టరు యం-చెన్నారెడ్డి, గౌతులచ్చన్న, రావినారాయణరెడ్డి, శారదామిత్ర, వాసుదేవ్ నాయక్ యం-పి-, పి-వి-జి- రాజు, యం-పి- గార్లను ఆహ్వానించాలని నిర్ణయించారు.

సదస్సు సందర్భంలో ఏలూరులో 20వ తేదీన ఏకపాత్రాభినయం, చిత్రవేషధారణ, వ్యష్టిగానం, సమష్టిగానములలో పోటీలు జరపాలని నిర్ణయించారు. పోటీలలో పాల్గొన దలచిన వారు. వ్యక్తులైతే అర్ధరూపాయి, దళాలయితే ఒక రూపాయి ప్రవేశరుసుముతోసహా ఈనెల 15వ తేదీకల్లా "కార్యదర్శి, ఆహ్వానసంఘం ఆంధ్రప్రదేశ్ యువజన సదస్సు, కూడలి బజారు ఏలూరు" చిరునామాకు దరఖాస్తులుపంపవలసిందిగా ఆంధ్రప్రదేశ్‌లోని యువ కళాకారులందరకూ విజ్ఞప్తి చేశారు.

కేంద్ర సాంఘిక సంక్షేమసంస్థ పథకాలు

పురోగతి సమీక్ష

కొత్తఢిల్లీ, డిసెం 9

కేంద్ర సాంఘిక సంక్షేమ సంస్థ వివిధ రాష్ట్రాలలో 56 సంక్షేమ విస్తరణ ప్రాజెక్టుల-[నగర ప్రాంతీయ]ను మంజూరు చేసింది వాటిలో కొన్ని యిదివరకే పనిప్రారంభించాయి. పెద్ద నగరాలలో జన సమర్దం ఎక్కువగా ఉన్న ప్రాంతాలలో ద్వితీయ ప్రణాళికా కాలంలో మొత్తంవందప్రాజెక్టులను ప్రారంభించ తలపెట్టారు. ఇందుకోసమై సాంఘిక సేవా సంఘాలు, రెడ్‌క్రాస్ సంఘం, రోటరీక్లబ్, భారత సేవక్ సమాజ్‌శాఖలు, రామకృష్ణమిషన్ మొదలయిన సంఘాల సహాయం స్వీకరిస్తున్నారు. సమాజాభివృద్ధి ప్రాంతాలలో 72 సమన్వితసంక్షేమ ప్రాజెక్టులను మంజూరుచేశారు వాటిలో 4 ప్రాజెక్టులు మొదటి దశ అభివృద్ధి బ్లాకులకు చెందినవి. మిడిల్ స్కూలు, స్కూలుపైనలు పరీక్షలకు సంక్షిప్త శిక్షణ తరగతుల నేర్పాటు చేసి మహిళలను తర్ఫీదు చేసేందుకు యీ సంస్థ యింతవరకూ 28 పథకాలను మంజూరు చేసింది. గ్రామ సేవికలుగానూ, మంత్రసానులుగా నూ వారు తయారవడానికి మహిళలుతగు అర్హతలు సంపాదించుకునేందుకు యీ శిక్షణతరగతుల నేర్పాటుచేస్తున్నారు.

నగరాలలో అనాథలు రాత్రిపూట పడుకునేందుకు శరణాలయాలను నెలకొల్పేపని భారతసేవక్ సమాజ్‌కు అప్పగించారు. వారు ప్రాథమిక ఏర్పాట్లు పూర్తిచేసి, 9 పట్టణాలలో అలాంటి శరణాలయాలను ఏర్పాటుచేసేందుకు 11 పథకాలు సమర్పించారు. ఈ పథకాలను యీ సంస్థ యిప్పుడు పరిశీలిస్తోంది. అవిత్వరలోనే పనిచేయగలవని ఆశ.

160 మందివృత్తిపనివారుయిప్పుడు అరు విద్యాలయాలలో అంబర్ చర్కా శిక్షణ పొందుతున్నారు. వృత్తిపనివారల రెండవబట్టుకు బొంబాయిలో చేతివృత్తుల శిక్షణ కళాశాలలో తర్ఫీదు నిస్తున్నారు. కుటుంబ బాధ్యతలు వహించే మహిళలు తమ తీరిక సమయాలలో నాలుగు డబ్బులు సంపాదించుకోవడానికి యీ శిక్షణ ఉపకరిస్తుంది.

కేంద్ర వాణిజ్య, పారిశ్రామిక మంత్రిత్వశాఖ యింతవరకు 9ఉత్పత్తి కేంద్రాలను మంజూరు చేసింది. శిక్షణానంతర సంస్కరణ గృహాలకు అనుబంధంగా యీ ఉత్పత్తి కేంద్రాలను ఏర్పరుస్తున్నారు. 24 సంస్కరణ గృహాలూ, 48 జిల్లాశరణాలయాలూ కూడా అప్పుడే పనిప్రారంభించాయి.

వికలాంగులకు పునరావాస సౌకర్యాలు కల్పించే నిమిత్తం సంక్షేమ విస్తరణ ప్రాజెక్టు ప్రాంతాలలో వికలాంగుల సర్వే కార్యక్రమాన్ని నిర్వహించాలని కేంద్ర విద్యామంత్రిత్వశాఖ కేంద్ర సాంఘిక సంక్షేమ సంస్థను కోరింది. ఇందుకోసం ఒకప్రశ్నావళిని తయారు చేసి ప్రాజెక్టు నిర్వాహకసంఘాలకు పంపుతోంది. ప్రాజెక్టు సిబ్బంది సహాయంతో ఆ సంఘాలు యీ సర్వేను నిర్వహిస్తాయి.

.....

భద్రాచలం శ్రీరామ దేవాలయం

మేనేజిమెంట్ దేవాదాయశాఖకు మార్పిడి

హైదరాబాద్, డిసెం 9

భద్రాచలంలోని శ్రీరామదేవాలయాన్ని దేవాదాయశాఖ కమీషనర్ శ్రీ పైడిలక్ష్మయ్య స్వాధీనపర్చుకోవడంతో ఆదేవాలయంపై 180 సంవత్సరాలుగా నిజాంకున్న యాజమాన్యానికి స్వస్తి చెప్పబడింది.

కమీషనర్ మరికొందరు ఉద్యోగులతో సహా డిసెంబర్ 5న భద్రాచలం వెళ్ళి ఖమ్మం కలక్టర్‌నుండి లాంఛనప్రాయంగా ఆ దేవాలయ మేనేజిమెంట్‌ను స్వాధీనపర్చుకొన్నారు. అంతకు ముందు కమీషనర్‌ను దేవాలయ గౌరవాలతో స్వీకరించారు.

ఈ దేవాలయంపట్ల చాల నిర్లక్ష్యం చూపబడిందనీ, ముక్కోటి ఏకాదశికి ముందు కొన్ని విషయాలను సరిచేయవలసి ఉన్నవనీ ఆయన విలేకరులకు చెప్పారు. ప్రయాణికుల సౌకర్యార్థం యింకా ఎక్కువ సత్రాలు నిర్మించవలసి ఉంది.

సదస్సులో ప్రవేశ పెట్టేందుకు తీర్మానాలు రూపొందించేందుకొక ఉపసంఘం నియమించబడింది.

ఆర్గనైజింగు కమిటీ మరునటి సమావేశం 18, 19 తేదీలలో ఏలూరులో జరపాలని తీర్మానించబడింది

సహకారవిధానంద్వారా దేశ ఆర్థికాభివృద్ధి

ప్రజలు స్వార్థ సంకుచిత భావాల విడనాడాలని

కేంద్రమంత్రి మాలవీయ సలహా

భోపాల్, డిసెం 8

శివపురిలో మధ్య ప్రదేశ్ ప్రథమ సహకార మహాసభకు ప్రారంభోత్సవంచేస్తూ కేంద్ర నూనె మరియు గనుల శాఖమంత్రి కె. డి మాలవీయ సహకార విధానంవల్లనే దేశం ఆర్థిక స్వాతంత్ర్యాన్ని సముపార్జించుకొనగలదన్నారు. మనదేశంలో సహకారోద్యమ వ్యక్తికి సంకుచిత స్వార్థ భావాలను విడనాడి ప్రజలు జాతి అభివృద్ధి దృష్ట్యా విశాల భావాన్ని అలవరచుకోవాలన్నారు. గడచిన ఎనిమిది వింవత్సరాలలో దేశం విద్యుచ్ఛక్తి ఇరిగేషన్ పరిశ్రమల రంగమందు గమనార్హమైన అభివృద్ధిని సాధించినదని ఇంకా ప్రజల జీవన స్థాయి చాలా పెరుగవలసిఉన్నదని శ్రీ మాలవీయ అభిప్రాయ పడినారు. సహకార విధానంద్వారానే ప్రజల జీవనస్థాయిని పెంచుకొనగలమన్నారు.

—

శాస్త్రవిజ్ఞానంలో సోవియట్ ప్రగతి

బ్రిటిష్ శాస్త్రజ్ఞుని ప్రశంస

లండన్ డిసెంబర్ 8

ఇటీవల సోవియట్ దేశాన్ని సందర్శించి వచ్చిన ప్రఖ్యాత బ్రిటిష్ అణు విజ్ఞానశాస్త్రవేత్త సర్ జాన్ కాక్‌క్రాఫ్ట్ "ఈవినింగ్ స్టాండర్డ్" పత్రిక కిచ్చిన యింటర్వ్యూలో సోవియట్ శాస్త్ర విజ్ఞాన ప్రగతిని ప్రశంసించారు.

కంట్రోల్డు ఫ్యూజన్ పరిశోధనలో, అంటే విద్యుచ్ఛక్తిఉత్పాదనకు థెర్మోన్యూక్లియార్ ప్రతిక్రియల ప్రయోగములో సోవియట్ శాస్త్రజ్ఞులు గొప్ప కృషి చేస్తున్నారని ఆయన నొక్కి చెప్పారు. ఫ్యూజన్ ప్రతిక్రియలగురించి సోవియట్ శాస్త్రజ్ఞులు విస్తృతస్థాయిలో పరిశోధనలు జరుపుతున్నారు. వారికి పరిశోధక సిబ్బంది చాలఎక్కువగాఉండడంవల్ల బ్రిటన్‌లో జరుగుతున్న దానికంటే ఎక్కువకృషి చేయగలుగుతున్నారు బ్రిటన్‌లో 5000 మంది ఇంజినీర్లు తయారౌతూంటే అక్కడ 50,000 మంది తయారవుతున్నారు.

బ్రిటన్, సోవియట్ దేశాలలోని శాస్త్రజ్ఞుల స్థితిగతులను పోల్చిచెబుతూ సర్ జాన్ కాక్‌క్రాఫ్ట్ సోవియట్ శాస్త్రజ్ఞులకు జీతాలుకాగాయిస్తానీ వారు మంచి స్థితులలో పనిచేస్తున్నారనీ చెప్పారు బ్రిటన్‌లో యువశాస్త్రజ్ఞులు పెద్ద జీతాలు లభించే ఉద్యోగాలకోసం దేశం వదలిపోవలసి వస్తూంది

తిండిగింజల టోకు వ్యాపారం

స్వాధీనం చేసుకోడానికి ప్రస్తుతం సంకల్పం లేదట

హైదరాబాద్, డిసెంబర్ 9

వ్యవసాయ మంత్రి శ్రీ పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి నేడు రాష్ట్ర శాసనసభలో శ్రీమతి టి లక్ష్మీకాంతమ్మ అడిగిన అల్పవ్యవధి ప్రశ్నకు జవాబిస్తూ తిండిగింజల టోకువ్యాపారాన్ని తీసుకొనే ప్రతిపాదన ప్రస్తుతం ప్రభుత్వానుముందు లేదన్నారు. అయితే యీ సమస్య పరిశీలించబడుతున్నదనీ యీ అంశముపై రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంతో ఉత్తర ప్రత్యుత్తరాలను జరుపుతున్నదనీ ఆయన వివరించారు.

[ఎ. ఎన్ ఎస్]

—...

విదేశ మారక చట్టం నిబంధనల ఉల్లంఘన

గత నెలలో 10 కేసులపై తీర్పు

న్యూఢిల్లీ, డిసెం 9

కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖలో అమలు విభాగం డైరెక్టరేటు 1951 నవంబరు నెలలో 1947 వ సంవత్సరపు విదేశ మారకం క్రమబద్ధం చట్టం క్రింద వదినేరాలను విచారించి తీర్పు యిచ్చింది నేరస్థులపై మొత్తం 46 రూపాయల జరిమానా విధించారు ఈనేరస్థులలో వ్యాపార సంస్థల యజమానులూ, భాగస్వాములూ వున్నారు. ఈ జరిమానాలకు డు, విదేశాలలో వారి శాఖలలో జమగా వున్న సొమ్మును స్వదేశానికి తెప్పించుకోవాలనికూడా కొన్ని కేసులలో నేరస్థులను ఆదేశించారు.

.....

ఇరాకి ప్రభుత్వానికి వ్యతిరేకంగా కుట్ర

కైరో, డిసెం 9

నూతన ఇరాకి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పన్నబడిన కుట్ర ఒకటి విఫలం చేయబడినదని ఇరాక్ ప్రధాని బ్రిగేడియర్ అబ్దుల్ కాసిమ్ నేడు ప్రకటించారు. ఈ కుట్రవెనక యునైటెడ్ స్టేట్సు కలదని వీరుసూచించారు.

వలస పాలననుండి ఆఫ్రికా విముక్తి

అహింసా పద్ధతుల ఆచరణలో పెట్టాలని ఘానా ప్రధాని

అక్రా, డిసెం 9

ఘానాప్రధాని డాక్టర్ క్వామిక్రుమా ఆఫ్రికాకు సామ్రాజ్యవాద వలస తత్వంనుండి విముక్తి పరచుటకు అహింసాయుత పద్ధతుల అన్నింటిని అన్వేషించి అమలులో పెట్టాలని సహా ఇచ్చారు వీరు ఇక్కడ ఆఫ్రికా ప్రజా మహాసభకు ప్రారంభోత్సవం చేశారు

ఆసియా-ఆఫ్రికా రాజ్యాలఆర్థికాభివృద్ధి

పరస్పర సహకారానికై కైరోలో నాల్గురోజుల సమావేశం

కైరో, డిసెం 9

ఆర్థిక సాంకేతిక రంగాలలో పరస్పరం సహకరించుకొనేందుకు ఆఫ్రో ఆసియా రాజ్యాలు తొలిమారుగా ఇక్కడ నాలుగు రోజులపాటు సమావేశమవుతున్నాయి

ఇండియా నేపాల్ లతోసహా ఆఫ్రో ఆసియా ఖండాల రాజ్యాలు మొత్తం 45 ఇందు పాల్గొంటున్నవి. భారత ప్రతినిధి వర్గానికి శాంతిలాల్ మంగళదాస్ నాయకత్వం వహిస్తున్నారు.

ఐక్యఅరబ్ రిపబ్లిక్ అధ్యక్షులు నాసర్ ఏర్పాటు ఆర్థిక వ్యవహారాల మంత్రి డాక్టర్ అబ్దుల్ మొనైమ్ ఎల్ కైసుని ఈ సభలకు ప్రారంభోత్సవం చేశారు. ఆసియా ఆఫ్రికా రాజ్యాలు వేనికవి ఒంటరిగా తమ ఆర్థికాభ్యున్నతిని సాధించుకొనలేవని అందువల్ల పరస్పరం సహకరించుకొని ప్రజల జీవనస్థాయి అభివృద్ధికి క్రమించడం తగునని వీరన్నారు ఈ దేశాలు స్వతహాగా తాము క్రమించి అభివృద్ధి పొందగలనని జాప్యప్రసంగానికి రుజువుచేయాలని అన్నారు.

బాండుంగ్ సమావేశం జరిగిన నాలుగు సంవత్సరాలఆసియాఆఫ్రికా రాజ్యాలు తిరిగి సమావేశమవడం ఇదే ప్రథమం. ఈ సభ అయిదు ఉపసంఘాలుగాచీలి వివిధ సమస్యల పరిశీలింపగలదు.

పశ్చిమ పాకిస్తాన్ మాజీ మంత్రికి కఠిన శిక్ష

లాహోర్, డిసెం 9

పెషావర్‌లోని మార్షల్ లా న్యాయస్థానం పశ్చిమ పాకిస్తాన్ మాజీడిప్యూటీ మంత్రి యూసుఫ్‌మహ్మద్ ఆతని ఇద్దరు సోదరులకు మూడు సంవత్సరాల కఠిన శిక్షను విధించినది. యూసుఫ్ మహ్మద్‌కు ఈ శిక్షతోకాకు 5వేల జరిమానాగూడా విధించబడినది. జరిమానా చెల్లించనట్లయితే మరి రెండు సంవత్సరాల కఠినశిక్ష. ఈతని తమ్ములకు చెరి రు 2వేలు జరిమానా వేయబడినది వీరు జరిమానా చెల్లించనిచో ఒక సంవత్సరం పొడిగించిన శిక్ష విధింపబడగలదు అక్టోబర్ మూడవ వారంలో వీరివద్ద గోధుమ పట్టుబడినది.

—

సోవియటు స్పుత్నిక్ వాహకరాకెట్

మాస్కో, డిసెంబరు 8

సోవియటు మూడవ స్పుత్నిక్ వాహకరాకెట్ గత బుధవారం భూమి వాతావరణపుపొరలలో ప్రవేశించి ధ్వంసమైపోయినట్లు టాస్ వార్తా సంస్థ నేడు ప్రకటించినది.

కారు ప్రమాదంలో కృష్ణమీనన్‌కు గాయం

న్యూయార్క్, డిసెం 9

నిన్న న్యూయార్క్‌లో జరిగిన కారు ప్రమాదంలో భారత రక్షణ మంత్రి శ్రీ వి కె. కృష్ణ మీనన్ మోకాలికి గాయం తగిలింది.

భారత ప్రతినిధి వర్గం కెడలిక్ కారులో మొదటసీటులో కూర్చుండి శ్రీ మీనన్ వెడుతుండగా నిన్న రాత్రి న్యూయార్క్ మధ్యలోని సెంట్రల్ పార్కువద్ద ఒక టాక్సీకి కారు గ్రుద్దుకొన్నది. మీనన్ చాల కదలిపోయి కారు ప్రక్కకు గ్రుద్దుకొన్నారు. దానితో కుడి మోకాలుకు గాయమైనది-

ఆయనకు డాక్టర్ హెచ్ జిగ్ న్యూయార్క్ హోటల్‌లో చికిత్స చేశారు- ఆ కారులోనేఉన్న శ్రీఆర్-బండారి, అతని భార్యకు ఎట్టి గాయాలూ తగలలేదు-

మీనన్ చాల బాధపడినారనీ, అయితే ఆందోళన పడవలసింది ఏమీ లేదనీ భారత ప్రతినిధివర్గంవారు తెలియజేస్తున్నారు-

వచ్చేవారం ఆయన న్యూఢిల్లీకి బయలుదేరవలసి ఉంది-

—

రామ్‌కోట్‌లోని సరోజినీ నాయుడు హాలులో నేటి సాయంత్రం హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మానవ హక్కుల రక్షణ దినపు పదవ వార్షికోత్సవ సందర్భంగా బహిరంగ సభను జరుపుచున్నది. ఇందు స్థానిక స్వపరిపాలనా కార్మిక శాఖల మంత్రి డి సంజీవయ్య సహకార మంత్రి నవాబ్ మెహదీనవాజ్‌జంగ్ మున్నగువారలు ప్రసంగించగలరు.

4 వ సంయుక్తవారము.

ఇంపైనసంగీతము, హృదయవిదారకమైన ఘట్టములతోనిండి స్త్రీ భక్తి, త్యాగములచూపు అత్యుత్తమ చిత్రము.

దుర్గా ఫిలింస్ వారి

పతిభక్తి

తా॥ సావిత్రి, శివాజీగణేశన్, జెమినీగణేశన్, తంగవేలు, బాలయ్య, నాగయ్య, మాలతి,

దీపక్ & రాజేశ్వర్

హైదరాబాద్. సికింద్రాబాద్.

మరియు

రాజరాజేశ్వరి - వరంగల్ - రమేష్ టాకీస్ - నిజామాబాద్.
ప్రభాత్ టాకీస్ - ఖమ్మంమెట్.
రాధాకృష్ణ టాకీస్ - మహబూబ్‌నగర్.
నవయుగ విడుదల.

(Trupix)

విజయవంతమైన 8వ సంయుక్త వారము

బాసుచిత్రా మందిర్ వారి

* సవేర *

తా॥ అశోక్‌కుమార్, మీనాకుమారి, బిపిన్‌గుప్తా.

రాయల్ చిత్రా

హైదరాబాద్. సికింద్రాబాదు.

(Trupix) త్రిసిసి కార్పొరేషన్ రిలీజ్.

14 వ మహత్తర సంయుక్త వారము

భార్య, భర్త, వారి పసిబాలుని యొక్క విచిత్రమైన గాథ.

అనుపమాచిత్రా వారి "తలాఖ్"

తారాగణం:- రాజేంద్రకుమార్, కామినీకౌదమ్, రాధాకృష్ణన్, బాలనటుడు : అశ్విని.

దర్శకుడు:మహేష్‌కౌశల్. సంగీతం: సి. రామ్‌చంద్ర

ప్యాలెస్ అజంతా

హైదరాబాద్. సికింద్రాబాద్.

Trupix ప్రకాశ్ పిక్చర్స్ విడుదల.

డిశంబర్ 18 గురువారం నుండి గొప్ప విడుదల

వేలాది ప్రజల నాకర్షించు అసమాన చిత్రము
వెండితెర వలంకరించుచున్నది.

Cecil B de Mills'

"THE TENCOMMAND MENTS"

ది టెన్ కమాండ్‌మెంట్స్

పంచరంగుల చిత్రము (In Vistavision)

PLAZA - ప్లాజా

Secunderabad సికింద్రాబాద్.

డిశంబర్ 11 నుండి అడ్వాన్సు బుకింగ్.

నేటి రాత్రి నేటి రాత్రి

అనుపమ వారి

అత్తా ఒకింటి కోడలే!

తారలు: జగ్గయ్య, రమణారెడ్డి, రమణమూర్తి, పెరుమాళ్లు, కుటుంబరావు, గిరిజ, సీత, సూర్యకాంతం.

రాహత్ మహల్

ముషీరాబాద్.

(Cima) పూర్ణా రిలీజ్.

పసందైన 10 వ సంయుక్త వారము

సంగీతా వారి ఇంటి గుట్టు

తారలు:- సావిత్రి, ఎన్. టి. రామారావు, రేలంగి, రాజసులోచన.

దిల్‌షాద్ ప్యారడైజ్

హైదరాబాద్ సికింద్రాబాద్.

మార్కండేయ- వరంగల్.

(Trupix) భ్రమియా విడుదల.

రేడియో

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసై)

గురువారం, డిసెంబర్ 11

ఉ॥ 6-30 సుప్రభాత్ (భ), 6-35 కార్యక్రమవివరణ, 6-40 భక్తిరంజని, 7-00 హైదరాబాద్ బి వలె, 7-45 సంగీత శిక్షణ, 8-00 హైదరాబాద్ బి వలె, 8-15 హిం- వా, 8-30 హిందూస్థానీ సంగీత పాఠము, 8-45 ప్రసార సమాప్తి.

